# వెన్నెల



పెరటి వసారాలో పంచకింద గదిలో తను పుట్టగానే. మంచంమీద అమ్మ పక్క పడుకోబెట్టగానే కిటికీలోంచి చూస్తే-తనకి బోధ పడలేదుగాని-అది అర్ధరాత్రే అక్కడ నిండు చంద్రుడే. అదంతా పండు వెన్నెలే. అప్పుడు. ప్రసవించిన బాధతో బరువుగా అమ్మ మూలిగే ఉంటుంది. సంతోషంతో అమ్మ సన్నగా నవ్వే ఉంటుంది. తను ఏడుస్తూ ఆ చంద్రుణ్ణి చూసే ఉంటాడు. ఏడేడ్చి అలిసిపోయిన తననా రోజున కిటికీలోంచి జారిన చిరువెన్నెల మెల్లమెల్లగా నిమిరే ఉంటుంది. అమ్మ నొప్పి పోయేలా చల్లగా విసిరే ఉంటుంది.

కాని—

మరొక నెల్లాళ్ళకే. ఏంత రాత్రయిందో కాని అప్పుడుకూడా అదే నిండు చంద్రుడే అప్పుడు కూడా అయో పండు వెన్నెలే. అప్పుడూ చీకటి గదిలో అదే కుక్కి మంచంమీద పడుకొని జీవితంలో వెన్నెలకోసం ఆఖరిసారిగా అటు తిప్పిన అమ్మ ముఖంమీద ఆరని కన్నీటిమీద ఆ కిటికీలోంచి జారిన వెన్నెల జీర జాలిజాలిగా ఆమెని జోగొట్ట ఉంటుంది: ఆమె విడిచిన వెచ్చని చివరి నిటూర్పుకి అంతటి తడి వెన్నెల కూడా ఉక్కిరి బిక్కిరయే వుంటుంది: ఓదార్చ మరింక శక్తిలేక సన్నసన్నగా వెనక్కి వెళిపోయే ఉంటుంది. అప్పుడు తను ఆ పక్కనే ఉన్నాడు కాని అమ్మ కంటిమీద ఆఖరి వెన్నెలనిగాని అమ్మ కంటిలోని కాటుక చీకటినిగాని తను చూడనైనా చూడలేదు. సుఖంగా పడుకోకుండా కన్నువిప్పి లేచి కాళ్లూ చేతులూ కొట్టుకొని నెత్తీ నోరూ మోదుకొని కెవ్వుమని కేడుమని బావురుమని ఏడవాలని అయో తనకెవరూ అప్పుడు చెప్పనైనా చెప్పలేదు.

ఆ తరవాత—

కొన్నాళ్ళకి మరి ఏడేళ్ళకి. తను తాతగారింటి నించి గాభరా గాభరాగా గుమ్మందాకా ఎవరి చెయ్యో పట్టుకొనివచ్చి, అక్కడనించి రివ్వుమని ఇంట్లోంచి పరిగెట్టి. పెరట్లోకి వెళ్లి. అక్కడ పొట్ల పందిరికింద బావిమీద అవలంగా పడుకున్న నాన్న దగ్గరికి వెళ్లి అక్కడ కూర్చున్న అక్కని కావలించుకొని ఏడ్చినప్పుడు తన కళ్ళంట కారినవి వెచ్చ వెచ్చని కన్నీటి ధారలే: అక్క కళ్లనించి ప్రవహించినవి కటిక చీకటి రేఖలే. అప్పుడక్కడ ఆ పందిరికింద అటు చూస్తే ఆ నిశ్శబ్దంగా పడున్న నాన్నమీద అమ్మయ్యో!

"అక్కయ్యా అదేంటది?"

"ఏమి చెప్పను తమ్ముడా! అది పచ్చ పచ్చల జాతి వెన్నెలే."

---

## కృతజ్ఞత

*మహాకవి*

**శ్రీరంగం శ్రీనివాసరావుగారికి—**

## అంకితం

*చిరంజీవి*

**శ్రీరంగం రాజేశ్వరరావుకి—**

---

ఆ తరవాత. జ్ఞాపకం లేదా?

జ్ఞాపకం ఉందవునానాడూ వెన్నెలే.

ఏనాడు?

అక్క పెళ్ళినాడు.

ఆనాడు వాకిట్లో పందిరికింద ధగధగలాడేది పెట్రొమాక్సు దీపమే అయినప్పటికీపందిరిపైనంతటా కలకలా వెలిగినది వెన్నెలే. పండు వెన్నెల పందిరికింద పెళ్ళి తతంగం మధ్య పళ్లెంలో కనిపించనిది వరుడికివ్వాల్సిన కట్నమే. అప్పుడు కోపించి పీటలమీంచి లేచిపోయినవాడు రెండో పెళ్ళికుమారుడే. అందరిమధ్యా అంతట అతని కాళ్ళు పట్టుకుని గొల్లుమని ఏడ్చినవాడు సాక్షాత్తు తనతల్లితో బుట్టువే. అప్పుడు పక్కకెళ్ళిపోయి. గదిలో కూలబడిన అక్కకి గుండె నిండా నిప్పులే. ఆమెచుట్టూ చీకటే. అంతలోనే ఆ చీకట్లోంచి లేచి ఆ ఏసుపు జట్టెత్తు పెరట్లోకి పరిగెట్టిన అక్కనిండా అక్కచుట్టూ ఆ క్షణంలో అహో- అయో- భగుమన్నదినింగారపు వెన్నెలే. ఆ రాత్రి గట్టుమీద కాలుపెట్టి. ఆకాశానికి దండం పెట్టి అమ్మయ్యో అమ్మయో ఆ రాత్రి విరాళతో తన అక్క నూతిలోకి దూకినపుడు విశ్వేష్టుడై నిలబడిపోయి పైనించి చూసినవాడు శివుని జటాజూటపు చంద్రుడే. కొబ్బరాకులమీంచి నూతిలోకి జారినప్పటికీకూడా అక్కని తాకనైన తాకలేకపోయినవి ఆతని సుకుమారపు చేతులే. ఆ తరవాత, అక్కని "అయ్యయో నా అక్కయ్యని" పైకి తీసిన తరవాత, చల్లారిన ఆమె శోకాగ్నిని చూసి పరితపించి అశ్రువారలతో ఆమెని తడిపి ముంచెత్తినవి ఆ మహనీయుని ఆ దయామయుని జాలి కన్నులే కన్నులే.

# రాచకొండ విశ్వనాథశాస్త్రి



అల్లప్పుడు,

ఆ రోజున,

తన పరీక్ష పాసయిందో లేదో అని సంత బయలు గట్టువార, చిల్లర కిళ్లీకొట్టుదగ్గర సందె చీకట్లో అతి తొందరగా పేపరు వెతికి వెతికి చూసిన రోజున — ముందేవచ్చి కూర్చున్న నెల వంకని చూసి ముఖం మాడ్చుకొని గబ గబ దిగిపోయిన ఆనతింబపు ఎరుపింకా ఉన్నప్పటికీ, ఎంతో మసకమసగ్గా వెలిగినదే అయినప్పటికీ, అది కూడా వెన్నెలే. అక్కరకిరాని మూడో క్లాసులో తను పాసయేనని అప్పుడే తను తెలుసుకున్నప్పుడు అస్తమించిన సూర్యకాంతి అయిపోయినవి తన చిల్లర ఆశలే. కాని, పాసయ్యాడదే చాలు ఎందుకు పీకీ విచారాలు అని — ఆ నాటి సంత బయలులో ధూళితోనే నిండినప్పటికీ గోమూత్రం తో తడిసినప్పటికీ, కిరసనాయిలు వాసనేకాక ఏవేవో మట్టి వాసనలు వేసినదే అయినప్పటికీ, ఎంతో గుడ్డిదే అయినప్పటికీ — తనని హెచ్చరించి చెప్పినదది వెన్నెలే నునులేత వెన్నెలే.

అలనాడలనాటి రోజున —

ఆహా! అవునానాడది పసిడి నవ్వని పండు వెన్నెలే వెన్నెలే. అవునానాటి రాత్రి ఆ పందిరి నిండా వికసిత మందహాసాలతో విరియబూసినవి సుమసుమెత్తని మూగ మల్లెలే మల్లెలే. ఎంతో కొంతకి ఏదో ఉద్యోగం ఏలాగో ఓలాగున దొరికిందనిపిస్తే. పందిరిపక్క కూర్చొని తన గుండెలకి తల అన్చుకొని సంతోషంతో వెక్కి వెక్కి ఏడ్చినది మామ కుమార్తె మానవతి శీలవతి తన నెచ్చెలే నెచ్చెలే. ఆ నాడు పచ్చ గుర్రాలెక్కి పరవళ్లు తొక్కుతూ దేవులం కాకూడి తమ మీద మురిసి కురిపించినవి వెన్నెలవి రేకులే మల్లెలవి నవ్వులే.

ఆ నాడు, ఆమె కడుపులో కదిలినది తన స్వంత ప్రాణమే. మల్లెల రేకుల్లో వెన్నెల నవ్వుల్లో ఆ నాడే ఆ నాడే ఆ వెన్నెల్లో ఆమె గుండెల్లో చిన్నగా దగ్గినదేదో రోగమే. అవునయా అప్పుడూ వెన్నెలే.

అవును తండ్రీ అప్పుడూ వెన్నెలే. ప్రాణం పోతూన్నప్పటికీ ఆమె కళ్ళనిండా నవ్వులే. ఆమె మనసునిండా ఆశలయో ఆశలే. ఆఖరి వరకూ ఆమె చేసేవి బాసలే. కాని, ప్రాణం మరింక పోక తప్పదని ఆమె తెలుసుకున్నప్పుడు పచ్చటి బాలుణ్ని తన చేతిలో పెట్టి ఆఖరిసారిగా తన వైపు చూసి నవ్వుగా నిల్చిపోయినది ఆమె సత్యకాలపు టూపిరే. ఆమె ముఖంలో ఆఖరికి మిగిలిపోయినవి మూగ బాధల నీటి నీడలే; పాలిపోయిన వెన్నెల జాడలే.

కడినవచ్చి బాలు మరింక ఏ కష్టమూ పడకుండా పోయిన అదృష్టం ఆమెదే. ఆమె లేక పోతే తనకి బతుకంతా చీకటే అనిపించకుండా తన చేతిలో కాంతిపుంజం పెట్టిపోయిన దాన శీలంకూడా ఆమెదే.

అవునది ఆమె జల్లిన వెన్నెలే. అవునది ఆమె ఇచ్చిన భాగ్యమే. తల్చుకుంటే తనకి కళ్ళు పులకరిస్తుంది. ఆ నవ్వులు, అవి ఆమె పోలిక నవ్వులే. తనని ఇన్నాళ్ళిరవయ్యేళ్ల నిల బెట్టి ఉంచినవి అందు పుట్టిన ఆశలే.

ఆశలే ఆడియాసలే.

వాని ముఖం నిండా వెన్నెలే కాని వాని మనసునిండా నీడలే, వానిగుండెనిండా మంటలే.

అనేవాడు ఎందుకని అడిగితే:

"అంతటా వెన్నెలే, కాని, ఎవటా చిచ్చులే;"

వెన్నెలా వెన్నెలా నవ్వుమాపే దృశ్యాలకి మనసు చెదురుతుంది వెన్నెలా! నవ్వు మాపే చిత్రాలకి గుండె కరుగుతుందో వెన్నెలా అది సహజమే వెన్నెలా కాని ఆయా దృశ్యాలకి చిత్రాలకి నీ తడితో పడుచు రక్తం ఉడుకుతుందే వెన్నెలా. అదికూడా అతిసహజం కాదటమ్మా వెన్నెలా.

అవును యువకరక్తం ఉడుకుతుందది వెన్నెలా సుళ్ళుగా పరవళ్ళు తొక్కుతుందది వెన్నెలా.

వెన్నెలా ఓ వెన్నెలా

అవు నానాడూ వెన్నెలే.

ఎడతెరిపి లేకుండా పట్టపగ్గాల్లేకుండా దివి నుండి భువికి కురిసిన దానాడది ఎంతో చక్కని వెన్నెలే.

ఆ వెన్నెల్లో ఆ శారద రాత్రిలో తన ఇంటి ముంగిట నీడలో బితుకు బితుకుమని కూర్చున్నప్పుడు తనకి వినిపించిన ఏ కేకలే ఆ ఆవేశపు

(62 వ పేజీ చూడండి)

# వెన్నెల

(9 వ పేజీ తరువాయి)

కేకలువిని వేడెక్కినది తన రక్తమే. అంతలోనే ఆ కేకలమధ్య అసత్యాహింసలమధ్య ఏవేవిటవి అవేవిటవి?

అవి

అధర్మాలివి మర తుపాకులే.

అన్యాయాలివి కొరల కరువులే.

ఊరుకోలేక ఉండబట్టలేక వడివడిగా తన బడుతూ వెళ్ళి చూస్తే మిల్లుదుటూ మర తుపాకులే. వాటికెదంగా జన ప్రవాహమే.

పైకి చూస్తే ఆకాశంనిండా ఏటి చల్లని వెన్నెలే. చుట్టు చూస్తే వీధి నిండా వెండి తెల్లని వెన్నెలే వెన్నెలే. కింద చూస్తే రోడ్డునిండా ఉడుకు రక్తపు మడుగులే మడుగులే అందులో ఎర్ర నెత్తురు వెన్నెలే తడి వెన్నెలే.

ఏ దారులు చూడలేక, ఏ అన్యాయాలని సహించలేక. ఏ అనర్థాన్ని క్షమించలేక ఏ మంటలు భరించలేకపోతే పోయిందని ఏమయితే అయిందని ఎదిరించి నిల్చిన తన కొడుకు ప్రాణపు వేడినెత్తురు ఎక్కడమ్మా వెన్నెలా!

"నెత్తురంతా చిమ్మి అరిచె మందొక్క సారిగ కూలినపుడు నెత్తురు తా ఒక్కటే అపుడు తల్లీ ఒక్కటె మా నెత్తురంతా ఒక్కటే.

• • •

కన్న తల్లీ వెన్నెలా



(BEFORE TREATMENT)
(చికిత్సకు పూర్వం)


## నేను బ్రతికినా, పోయిన కాలు రాదన్నారు.

మాది కరీంనగర్ జిల్లా తోటపల్లి గ్రామము. నాకు 1964 జూన్ 15 న కుడిభాగం తుంటిలో నొప్పి కలిగి కాలు కుంటు యేర్పడి మూడు అంగుళములు చిన్నదయినది. ఎడమభాగం వెన్నుపూస ప్రక్కన గడ్డ పుట్టి రోజు రోజుకు పెరగటం ప్రారంభించింది. అది మామూలు గడ్డ అనుకొని అనేక కట్లు కట్టితిమి. కాని అది తగ్గకపోగా 20 రోజులకు పెద్ద నారింజ పంత అయినది. దానితో భయపడి కరీంనగర్ గవర్నమెంటు హాస్పిటల్‌లో చూపెట్టితిమి. వారు యిది వెన్నుపూసలలో క్షయవ్యాధి యనియు. ఒక సంవత్సరము పాటు సిమెంటుపట్టీ వేసెదమనియు, అంతకాలము మంచము పై కదలక పండుకొనవలయు ననిరి. మరియు కట్టు తీసిన తరువాత వ్యాధి తగ్గేది లేనిది అప్పటి పరిస్థితినిబట్టి చెప్పెదమనిరి వ్యాధి నివారణమైనా పోయినకాలు మామూలుస్థితికి రాదనిరి దానితో భయపడి హైదరాబాద్ ఉస్మానియా హాస్పిటల్‌లో చూపించితిమి. ఎక్సరే ఫొటోతీసి బొమికలకు తన్నములు పడినవని వారుకూడా పైవిధముగా చెప్పిరి. దానితో భయపడి విశాఖపట్టణము కె. జి. హాస్పటల్‌లో చూపెట్టితిమి. వారు కూడా ఆ విధముగానే చెప్పినారు.

ఇక గత్యంతరములేక పెదవాల్తేరు నందలి శ్రీ యోగాశ్రమములో ప్రవేశించి ఆరుమాసములు చికిత్స పొందితిని. భగవంతుని దయవలన వ్యాధి నివారణమై మంచి ఆరోగ్యము కలుగుటయేగాక పోయిన కాలుగూడా మామూలుస్థితికి వచ్చెను

మాకిట్టి మహోపకారముజేసి ప్రాణదాన మొనరించిన

శ్రీ రాఘవేంద్ర యోగీశ్వరులవారికి

మా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుచున్నాము.

ఇట్లు

అమరవాది వెంకట నర్సింహాచార్యులు



### శ్రీ యోగాశ్రమము, పెదవాల్తేరు, విశాఖపట్నం

డాక్టర్లకు సాధ్యముగాక వదలివేయబడిన అన్ని వ్యాధులకు చికిత్స చేయబడును


# నెహ్రూసూక్తం

హిమాలయం హైందవ ధర్మం
గంగానది భారత సంస్కృతి
కడుగకురా గంగాజలమున
మతాంతరుని చంపిన కత్తిని.

సహిష్ణుతకు శాంతికి నీతికి
గంగానది సంకేతమురా—
ధర్మానికి ధీరత్వానికి
హిమాలయము చిహ్నము సుమా!

మతం కన్న హృదయం గొప్పది
మమత దాని మింపైన ఉన్నది
ఏ మనిషిది ఏ మతమైనా—
మనిషికి మతం మానవత్వమే.

బృందావని వివిధ భూజములు
పరస్పరం కలహం నెరపునే?
మాను కన్న మనిషే హీనా—
మెసిదెందుకు? హృదయమ్మెందుకు?

మానవతే హైందవ ధర్మం
మంచితనం భారత సంస్కృతి
నరమారణ హోమం కొరకు
మతమెందుకు? సంస్కృతి ఎందుకు?

ధైర్యానికి స్థిరచిత్తతకు
శీతనగం ప్రతీక సుమ్మా—
క్షమాశక్తికి కారుణ్యానికి
గంగానది సంకేతమురా!

సోమసుందర్

లోకమంతా వెన్నెలే నీ పాలు పొంగిన వెన్నెలే.

కాని,

మాకు మాత్రం దానినిండా జీరలే పేద నెతుటి వేడి నెత్తుటి. జీరలే. దానికిందని మాకు మాత్రం విషపు నల్లని చీకటే, కాదు చీకటే.

వెన్నెలా ఓ వెన్నెలా.

ఓహో మా వెన్నెలా

అయ్యయో ఓ వెన్నెలా.